
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 190 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.04.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ఎక్కడ వెనుకబడ్డామో గుర్తించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'మన పార్టీ ఏయే మున్సిపాల్టీల్లో వెనుకబడి ఉందనే విషయాన్ని వెంటనే గుర్తించండి, అక్కడ వెంటనే రంగంలోకి దిగండి, బలోపేతానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోండి...' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, మున్సిపల్ ఎన్నికల బాధ్యులను ఆదేశించారు. టిక్కెట్ రాలేదని అలకబూనిన అసంతృప్త నేతలను బుజ్జగించాలని ఆయన వారికి సూచించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై ఏరోజుకారోజు రిపోర్టును తనకు అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వివిధ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాల్టీలకు బాధ్యులుగా ఉన్న మంత్రులు ఈ భేటీకి హాజరయ్యారు. జిల్లాల్లో నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సమావేశానికి హాజరు కాలేదు.

అయితే పీసీసీ చీఫ్‌కు వారు ఇదే విషయమై సమాచారమిచ్చారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... పలు సర్వేల ప్రకారం పార్టీ వెనుకబడి ఉన్న మున్సిపాల్టీల్లోని పరిస్థితులపై విశ్లేషించారు. తనతోపాటు మంత్రులు ఆయా ప్రాంతాల్లో ఎప్పుడెప్పుడు పర్యటించాలనే విషయాలపై ఆయన వారితో చర్చించారు. కాంగ్రెస్ వీక్‌గా ఉన్న జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలంటూ బాధ్యులకు సూచించారు. విబేధాలను పక్కనబెట్టి అందరూ సమిష్టిగా పని చేయాలని, ఓట్లు చీలకుండా చూడాలని కోరారు. పాత, కొత్త నేతలు సమన్వయంతో పని చేయటం ద్వారా కచ్చితంగా అన్ని స్థానాల్లోనూ పార్టీని గెలిపించాలంటూ దిశా నిర్దేశం చేశారు. ఈ బాధ్యత కచ్చితంగా పార్లమెంటు నియోజకవర్గ బాధ్యులదేనని స్పష్టం చేశారు. ఎన్నికలు అయిపోయేంత వరకు ఇన్‌ఛార్జిలందరూ జిల్లాలు, నియోజకవర్గాల్లో ఉండి మానిటరింగ్ చేయాలంటూ సీఎం ఈ సందర్భంగా ఆదేశించినట్టు సమాచారం. ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పీసీసీ చీఫ్‌తోపాటు వార్ రూమ్ దృష్టికి తీసుకురావాలంటూ ఆయన సూచించినట్టు తెలిసింది.

సీఎంకు అభినందనలు

హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన కెనడీ స్కూల్‌లో లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల పూర్తి చేసిన సంగతి విదితమే. సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకురాగా మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌తోపాటు మంత్రులందరూ సీఎంను అభినందించారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం ఆయన పర్యటిస్తారు. రూ.200 కోట్లతో అక్కడ ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేస్తారు. మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

90 శాతం స్థానాల్లో గెలుస్తాం : మహేశ్ కుమార్ గౌడ్

భేటీ అనంతరం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ తరపున పోటీ చేయబోయే 90 శాతం మంది అభ్యర్థులకు బీ–ఫామ్‌లను అందజేశామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తమకు ఎవరితోనూ పోటీ లేదని, తమకు తామే పోటీ అని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఐఎం, సీపీఐ(ఎం), సీపీఐ, జన సమితి పార్టీలతో పొత్తులుంటాయని చెప్పారు. ఒకట్రెండు నియోజకవర్గాల్లో తప్ప తమ పార్టీకి ఎక్కడా ఎలాంటి ఇబ్బందుల్లేవని స్పష్టం చేశారు. గద్వాల నేతల మధ్యనున్న సమస్యలను పరిష్కరించామని, జగిత్యాలకు సంబంధించి సీనియర్ నేత జీవన్‌రెడ్డితో చర్చిస్తామని వెల్లడించారు.

# 2 లక్షల ఉద్యోగాలేవి?



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు అందలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామంటూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్‌రెడ్డి ముఖం చాటేస్తున్నారనీ, మాటతప్పినందుకు ఆయన ముక్కు నేలకు రాసినా నిరుద్యోగులు క్షమించరని అన్నారు. ఈ మేరకు మంగళశారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తొలి ఏడాది రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక గాంధీ మాట అమలై ఉంటే, రేవంత్ సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదని విమర్శిం చారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి, ఫొటోలకు ఫోజులు కొట్టిన సీఎం, ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో రాష్ట్రం జీరో రిక్రూట్‌మెంట్‌గా మారిపోయిందన్నారు. 1.65 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్ఎస్‌పై పనిగట్టు కుని బురదజల్లి అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని తెలిపారు.

జాబ్ క్యాలెండర్‌కు పాతర

జాబ్ క్యాలెండర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పాతరేసిందని కేటీఆర్ విమర్శించారు. వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు, విద్యార్థులు వెంటాడుతారని తెలిపారు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేండ్ల నుంచి మూగబోయాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలనూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారనీ, సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేండ్లయినా అమలు కాకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారని చెప్పారు. ఆరు గ్యారెంటీలన్నీ గారడీలేననీ, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని విమర్శించారు.

# సీఎం మొద్దునిద్ర వీడాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడి అస్తవ్యస్తంగా మారిన గురుకులాలను, సంక్షేమ హాస్టళ్లను గాడినపెట్టాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థిని అశ్మిత పాము కాటుకు గురవడం తనను కలచివేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాల్లో నిత్యం కలుషిత ఆహారం, విద్యార్థుల ఆత్మహత్యలు, పాము కాట్లు వంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి మాత్రం కనువిప్పు కలగడం లేదని విమర్శించారు.గురుకులవిద్యా సంస్థల్లో అపరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ లేకపోవడం, అరకొర వసతులతో విషజ్వరాలు ప్రబలుతున్నాయయనీ,. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల ఆవరణలో సంచరిస్తున్న పాములు విద్యార్థులను కాటు వేస్తున్నాయని పేర్కొన్నారు.

# మెట్రో రెండో దశకు మోక్షమెప్పుడు?




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: విశ్వనగరంగా మారుతున్న హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు అత్యంత కీలకమైన 'మెట్రో రెండో దశ' విస్తరణ వ్యవహారం అటకెక్కుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మారి, కొత్త డీపీఆర్‌లు సిద్ధమైనా.. కేంద్రం నుంచి అనుమతుల్లో మాత్రం కదలిక లేదు. కమిటీల పేరుతో జరుగుతున్న ఈ జాప్యం వెనుక బలమైన రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది.

రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన మెట్రో రూట్ మ్యాప్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టింది. కొత్త రూట్‌లను(ఎయిర్ పోర్ట్ మెట్రోతో సహా) ఖరారు చేసింది. ఇందులో.. రెండో దశ ఫేజ్–2 'ఏ'లో 76.4 కి.మీ మొదటి 5 కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు.. 'బి' విభాగం కింద మూడు రూట్‌లలో నిర్మించనున్న 86.1 కి.మీ. కారిడార్‌లకు మరో రూ.19,759 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపినా, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్రం కొర్రీల మీద కొర్రీలు వేస్తోంది. ప్రయాణికుల రద్దీ అంచనాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, పరిశీలన పేరుతో కమిటీలను వేస్తూ కాలం వెళ్లదీస్తోంది. దీని వెనుక ఉన్న అసలు ఆంతర్యం 'నిధుల కేటాయింపు' అని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయంలో కేంద్రం వాటా ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే, రకరకాల సాంకేతిక కారణాలు చూపుతూ జాప్యం చేస్తున్నారన్నది ప్రధాన ఆరోపణ.

తెర వెనుక 'ఎల్‌అండ్‌టీ' ఎపిసోడ్..

మెట్రో మొదటి దశను నిర్మించి, నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రస్తుతం నష్టాల్లో ఉన్నామని, ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని లేదా ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని కొంతకాలంగా కోరుతున్న విషయం బహిరంగ రహస్యమే. ఎల్‌అండ్‌టీ మెట్రో బాధ్యతల నుంచి తప్పుకునే ప్రక్రియ లేదా ఈక్విటీ మార్పుల గురించి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఉంది. కానీ ప్రస్తుతం మొదటి దశ నష్టాల్లో ఉండగా, రెండో దశను ఎవరు నిర్మిస్తారన్న దానిపై కేంద్రానికి అనుమానాలు ఉన్నాయి. ఒకవేళ రెండో దశకు అనుమతి ఇచ్చినా, అది కూడా నష్టాల బాట పడితే ఆ భారం(సావరిన్ గ్యారెంటి) కేంద్రంపై పడుతుందన్న భయం ఢిల్లీ పెద్దల్లో ఉంది. అందుకే ఎల్‌అండ్‌టీ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చేవరకు రెండో దశను పెండింగ్‌లో పెట్టారన్న వాదన వినిపిస్తోంది.

'డబుల్ ఇంజిన్' లేని లోటేనా?

అన్నింటికంటే ప్రధానమైనది రాజకీయ కారణం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో (గుజరాత్, ఉత్తరప్రదేశ్) మెట్రో ప్రాజెక్టులకు చకచకా అనుమతులు, నిధులు మంజూరవుతున్నాయి. కానీ, తెలంగాణకు వచ్చేసరికి 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్'(వీజీఎఫ్) దగ్గర పేచీలు పెడుతున్నారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్' (కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం) ఉంటేనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ తరచుగా చెప్పుకుంటోంది. ఇప్పుడు తెలంగాణలో వేరే ప్రభుత్వం ఉంది కాబట్టి, అభివృద్ధి పనుల్లో జాప్యం చేయడం ద్వారా.. బీజేపీ ఉంటేనే పనులు జరుగుతాయి అన్న సంకేతాన్ని ప్రజల్లోకి పంపే ప్రయత్నం జరుగుతోందని రాజకీయ పరిశీలకుల మాట. ఎల్‌అండ్‌టీ నష్టాలైనా, కేంద్ర–రాష్ట్రాల పంచాయితీ అయినా.. అంతిమంగా నష్టపోతున్నది మాత్రం నగర ప్రజలే. కమిటీల పేరుతో కాలయాపన ఆపి, తక్షణమే రెండో దశ పట్టాలెక్కకపోతే, భవిష్యత్‌లో హైదరాబాద్ ట్రాఫిక్ స్తంభించిపోవడం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కిషన్‌రెడ్డి 'సన్నాయి నొక్కులు' ఎందుకు?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం సరైన డీపీఆర్ ఇవ్వలేదని విమర్శిస్తూనే, మరోవైపు కేంద్రం నిధులు ఇస్తుందని చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో అనుమతులు మాత్రం రావడం లేదు. నిజానికి ఎల్‌అండ్‌టీ ఆర్థిక ఇబ్బందులు, కేంద్రం సందేహాల గురించి కిషన్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉంది. నేరుగా ఆ విషయాన్ని చెప్పకుండా, రాష్ట్ర ప్రభుత్వంపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రాజెక్టు ఆలస్యానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలన్నది ఆయన వ్యూహంగా కనిపిస్తోంది.

# మేడారం మహాజాతర విజయవంతం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మేడారం జాతర విజయవంతం అయ్యిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. జాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ నాయకులు, కొన్ని మీడియా సంస్థలు, తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో తిరుగు జాతర జరుగుతుందని తెలిపారు. ఒకరిద్దరు మినహా ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని గుర్తు చేశారు. అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. పారిశుధ్యం, త్రాగునీరు, రవాణా, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదష్టకరమన్నారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. జాతరకు దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు వచ్చినట్టు భావిస్తున్నామని చెప్పారు. మేడారం చుట్టుపక్కల రోడ్లను వచ్చే జాతర సమయానికి వెడల్పు చేయడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని అన్నారు. గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలోని పనులపై త్వరలో అధికారులతో సమీక్షిస్తామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని అన్నారు. ఒక దొంగతనం ఘటనను కొందరు తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. చిన్నచిన్న లోపాలుంటే భవిష్యత్‌లో సరిదిద్దుకుంటామని తెలిపారు.

# హార్వర్డ్‌లో సీఎం కాస్ట్‌లీ చదువు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాస్ట్‌లీ చదువులు చదివితే, రాష్ట్రంలో గురుకుల విద్యార్థులు పాము కాట్లకు గురవుతున్నారని బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల స్కూల్స్ సంగతి దేవుడెరుగు ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాము కాటుకు గురై ఆస్పత్రిలో చేరిన గురుకుల బిడ్డ ప్రాణానికి రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గురుకులంలో ఇంటర్ విద్యార్థిని అశ్మిత పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడుతున్న వార్త కలచివేస్తోందని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులాలు విద్యా నిలయాలా.. లేక విషసర్పాలకు ఆవాసాలా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఇది ఆయన పరిపాలనా వైఫల్యం కాదా? అని పేర్కొన్నారు. రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ రంగుల లోకం చూపిస్తున్న రేవంత్ గురుకులాలను గాలికి వదిలేయడం సిగ్గుచేటని విమర్శించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సిడిపిఓ నాగలక్ష్మి..

## అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి.....





కుస్లి సర్పంచ్ నర్వాడే ప్రవీణ్ కుమార్ తో కలిసి అంగన్వాడి సెంటర్లను పరిశీలించిన సిడిపిఓ

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుసి గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సీడీపీఓ నాగలక్ష్మి, ఆమె మాట్లాడుతూ పిల్లల సంఖ్య తగ్గకుండా ఉండాలంటే వారినీ జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ప్రతి అంగన్వాడి టీచర్ సమయపాలన పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్వాడే ప్రవీణ్ కుమార్, ఏసీడీపీఓ మానస, సూపర్వైజర్ లక్ష్మీ, విశారదా, పాల్గొన్నారు

# సూక్ష్మ పరిశీలకులు విధులపై పూర్తి అవగాహనతో పనిచేయాలి

## లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఈవో భోజన్న సూచన



జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన మైక్రో అబ్జర్వర్లు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు



సమావేశంలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో జరిగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, అన్ని ప్రభుత్వ బడుల్లో ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల వంద శాతం హాజరు ఉండాలని అన్నారు. తరచూ బడికి రాని పిల్లల ఇండ్లకు వెళ్లి, వారి పోషకులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశం నిర్వహిస్తూ, వారి పిల్లల ప్రతిభకు సంబంధించి వివరాలను వారితో పంచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి బోర్డు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ, చదువులో వెనకబడిన పిల్లలు ముందుకు వెళ్లాలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఏ విద్యార్థి, ఏ సబ్జెక్టులో వెనకబడ్డారో తెలుసుకొని, వారి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. పరీక్షల ఫలితాలు, హాజరు శాతం వివరాలు విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం తమకు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఎక్కువ మార్కులు వచ్చే ముఖ్యమైన పాఠాలు ఎక్కువగా చదివిపించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పరీక్షలపై భయం, ఒత్తిడి దూరం చేస్తూ వారిని ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ భోజన్న, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం స్థానిక టీటీడీసీ కేంద్రంలో వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద జరుగుతున్న గుర్తుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ప్రతి కౌంటర్ వద్ద ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, అభ్యర్థులకు సమాచార అందజేత విధానాన్ని ఆయన సమీక్షించారు. గుర్తుల కేటాయింపులో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రక్రియ అంతటా పారదర్శకత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంతు నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, నోడల్ అధికారి రవీందర్, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, అభ్యర్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్--2025 క్రీడలు 4 నుంచి

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 3 అమృత్ తెలంగాణ సీఎం కప్--2025లో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఫిబ్రవరి 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు ఈ పోటీలు నిర్మల్‌లోని న్యూ కలెక్టరేట్ రోడ్ సమీప వాసవి వరల్డ్ స్కూల్ పక్కన ఉన్న మైదానంలో జరుగుతాయని పేర్కొన్నారు. అయితే అథ్లెటిక్స్ పోటీలు మాత్రం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తారని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఫిబ్రవరి 4న ఉదయం 8 గంటలకు వాసవి వరల్డ్ స్కూల్ మైదానంలో హాజరు కావాలని సూచించారు. టీమ్ గేమ్స్‌లో మండల స్థాయిలో ఎంపికైన జట్లు, వ్యక్తిగత క్రీడల్లో ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. మిగతా క్రీడలను నేరుగా జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని వెల్లడించారు.

# గుర్తుల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాజార్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్రాజర్షి షా



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక టీటీడీసీలో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ల ఉపసంహరణ, బి-ఫారాల పరిశీలన, గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల ఉపసంహరణ సమయంలో అనుసరించాల్సిన విధానం, రాజకీయ పార్టీలు సమర్పించే బి-ఫారాల పరిశీలనలో తనిఖీ చేయాల్సిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం వార్డుల వారీగా అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నియమావళి మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, నోడల్ అధికారి ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా నలుగురు మహిళలు మృతి..





మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 3 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని ట్రాక్టర్ బోల్తాపడి నలుగురు మహిళలు (రైతు కూలీలు) అక్కడికక్కడే మృతి చెందగా పలువురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మొగిలిపేట నుండి రత్నాపూర్ వెళ్ళేదారిలో ఎర్రంశెట్టి గంగాధర్ అనే వ్యక్తి తన తోటలోని సాయంత్రం పనులు ముగించుకొని గ్రామంలోకి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి మృతుల్లో సంపంగి సాయమ్మ భర్త ఎల్లయ్య 35 ఎవడ్డెర, మంగళారపు లలితా భర్త ధర్మరాజు 42ఎమంగలి, పెద్దిరెడ్డి గంగు భర్త 45ఎ గంగాధర్ మాదిగ, రొడ్డ వైష్ణవి తండ్రి పోచయ్య 13ఎ మాదిగ గా గుర్తించారు ఇంకా గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతున్నట్టు తెలుస్తుంది .ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలంటే గ్రామం లో నడుతుపున్న ట్రాక్టర్ డ్రైవర్లకు ఎంతమందికి లైసెన్సులు ఉన్నవి , ఎంతమందికి లేవు అని పోలీసులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

గ్రామంలో కొత్త ఇళ్లకు మొరం జారకొడుతున్న సమయంలో లైసెన్సులు లేని చాలా చిన్న పిల్లలను డ్రైవర్లుగా పెట్టుకుని చేయించుకోవడంపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం చాలా ఉంది.

# పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించడం లేదు.

## పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా




మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 3 : పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడ్డ కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించడం లేదని, పార్టీకి ఎలాంటి సేవ చేయని వ్యక్తులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ఇది మరోసారి నిరూపితమైందని పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను గత ముప్పై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని తెలిపారు. రాబోయే పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించగా, పార్టీకి సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడం తీవ్ర అన్యాయమని అన్నారు. పార్టీ కార్యకర్తగా, పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు తాను చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష హోదాలో ఉండి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు నిర్వహించానని తెలిపారు. ఈ క్రమంలో పలుమార్లు అర్ధరాత్రి అరెస్టులు ఎదుర్కొని, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించబడ్డానని, పార్టీ కోసం కేసులు కూడా నమోదయ్యాయని పేర్కొన్నారు. తన స్థానంలో బీ--ఫాం పొందిన వ్యక్తి గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెబల్‌గా పోటీ చేయడమే కాకుండా, ఇతర పార్టీల అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన వ్యక్తి అని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడం పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను అవమానించడమేనని అన్నారు. పార్టీ తన సేవలను గుర్తించకపోయినా, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేసిన పాషా, ఈ ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 3 : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటే భవిష్యత్తులో స్థిరపడతారని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు అన్నారు. మండలంలోని వేముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల క్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ ప్యాడులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద పిల్లలు చదువుకుంటున్నారని, వారి విద్య బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# బిఆర్ఎస్ పార్టీ బి - ఫారాలు అందజేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.

## 75 శాతం యువతకు అవకాశం.





కోరుట్ల అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 03: కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, మెట్పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ--ఫారాలు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు..కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు, పేద, యువత, మహిళల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని తెలిపారు.. మెట్ పల్లి కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 75 శాతం మంది యువతకే అవకాశం కల్పించామని తెలిపారు..యువతలో ఉన్న ఉత్సాహం, నూతన ఆలోచనలు, అభివృద్ధిపై ఉన్న దృఢ సంకల్పంతో కోరుట్ల మెట్ పల్లి పట్టణాలను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో యువతకు పెద్దపీట వేసినట్టు చెప్పారు. యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా స్థానిక సమస్యలపై చురుకైన స్పందన ఉంటుందని, పారదర్శక పాలనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా నిలుస్తుందని, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే పార్టీ విధానమని స్పష్టం చేశారు.. గతంలో బీఆర్ఎస్ పాలనలో కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.. రానున్న రోజుల్లో కోరుట్ల మెట్ పల్లి పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు..బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలను ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ టికెట్ ఇస్తా అని మోసం చేసిండ్లు.. రోదించిన మహిళా నాయకురాలు




మెట్ పల్లి:(కోరుట్ల) అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 03: కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని మోసం చేశారని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు హరిత ఆరోపించింది. మంగళవారం జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసంలో తనకు మెట్పల్లి మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ 24 వార్డు కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని కన్నీటి పర్యంతమైంది. ఆమెను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి ఓదార్చింది. ఆమె మాట్లాడుతూ. ఉదయం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య ఫోన్ చేసి జగిత్యాల కు వచ్చి బీ ఫామ్ తీసుకెళ్లామని చెప్పి, ఇప్పుడు లిస్ట్ లో పేరు లేదనటం ఎంత వరకు సమంజసం అని కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషయం పై జువ్వాడి నర్సింగరావును అడుగగా నేనేం చేయలేనని చేతులేత్తేశారంటు రోదించింది. గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశానని పట్టణ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇలా చేయడం సరికాదు అంటూ ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు కావాలని కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తీయించి వేశాడని ఆరోపించింది. తనకు టికెట్ ఇవ్వకపోతే మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య ఫోన్ చేసి జగిత్యాల కు వచ్చి బీ ఫామ్ తీసుకెళ్లామని చెప్పి, ఇప్పుడు లిస్ట్ లో పేరు లేదనటం ఎంత వరకు సమంజసం అని కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషయం పై జువ్వాడి నర్సింగరావును అడుగగా నేనేం చేయలేనని చేతులేత్తేశారంటు రోదించింది. గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశానని పట్టణ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇలా చేయడం సరికాదు అంటూ ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు కావాలని కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తీయించి వేశాడని ఆరోపించింది. తనకు టికెట్ ఇవ్వకపోతే మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది


# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అక్రమ మద్యం, నగదు, బహుమతులు తరలకుండా చూడాలని ఆదేశాలు.**

**పట్టణంలో ఐదు ఎస్ ఎస్ టి చెక్ పోస్టు.**

**50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే సరైన పత్రాలు తప్పనిసరి.**

**24 గంటలు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్పోస్టను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు సాయంత్రం తనిఖీ చేయడం జరిగింది. ఈరోజు సాయంత్రం ఆదిలాబాద్ పట్టణం శివారులో గల బట్టి సావర్గం చెక్ పోస్ట్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెక్పోస్టలో ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా మద్యం, నగదు, ఎన్నికలను ప్రభావితం చేసేలా బహుమతులు తరలకుండా పర్యవేక్షించాలన్నారు. పట్టణంలో ఐదు ఎస్ ఎస్ టి బృందాలచే చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 50వేల నగదు కంటే ఎక్కువగా ఉంటే సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే వాటిని సీజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావలా సీఐ కర్రె స్వామి, రూరల్ సిఐ కె ఫణిదర్, ఎస్సై వి విష్ణు వర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈరోజు నామినేషన్ ఉపసంహరణ (ఔఙ్ప్త్రుసతీఘుఝశ్రీ) ప్రక్రియ జరుగుతున్న దృష్ట్యా, ఈరోజు జిల్లా ఎస్పీ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు

# మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పరిష్కరించేలా కృషి చేయాలి.

**ఆదిలాబాద్ అతివరకు అండగా షీ టీం**

**మహిళలు, యువతులు, చిన్నారుల భద్రతకై రక్షణకై "షీ టీం".**

**పోలీస్ అక్క ద్వారా 5 బాల్య వివాహాలు నిలిపివేత.**

**షీ టీం, పోలీస్ అక్క ద్వారా కళాశాలలో, పాఠశాలలలో, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.**

**ఈ నెలలో 3 ఎఫ్ ఐ ఆర్, 09 పెట్టి కేసులు నమోదు.**

**56 అవగాహన కార్యక్రమాలు, 45 గ్రామాల సందర్శన, 51 రెడ్ హ్యాండెడ్ గా వ్యక్తులను పట్టుకోవడం.**

**విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ల పై అవగాహన.**

**మహిళలకు షీ టీం సహాయార్థం 8712659953 కి సంప్రదించాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహిళలకు భద్రతగా రక్షణగా ఆదిలాబాద్ "షీ టీం" అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం, పోలీస్ అక్క విస్తృతంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన మరియు కళాశాలలో, పాఠశాలలో ప్రతి ఒక్క విద్య సంస్థల నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ద్వారా విద్యార్థుల ద్వారా విశేష స్పందనను అందుకుంటుంది. మహిళలకు అండగా, రక్షణగా, ధైర్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. నెల రోజులలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందానికి 47 కాల్ రాగా అందులో 27 కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నెల రోజులలో 3 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్లు, అదేవిదంగా పోలీస్ అక్క ద్వారా 3 ఈ పెట్టి కేసులతో, వేధింపులను అరికట్టే దిశగా కృషి చేయడం జరుగుతుంది. నెల రోజులను 45 గ్రామాలను సందర్శించి 56 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నెల రోజులలో ఆదిలాబాద్ షీ టీం బృందం హాట్స్పాట్లను తనిఖీ చేసి మహిళలను యువతులను వేధిస్తున్న 51 రెడ్ హ్యాండెడ్ గా వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. బాధితులు మహిళలు యువతులు ఎలాంటి సందర్భంలోనైనా బాల్యవివాహాలు జరుగుతున్న నిర్భయంగా ఆదిలాబాద్ షీ టీం బృందం 8712659953 నెంబర్ ద్వారా సంప్రదించవలసిందిగా తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు అన్నారు. షీ టీం బృందాలు జిల్లాలోని ప్రతి ఒక్క కళాశాల నందు పాఠశాలనందు సందర్శిస్తూ విద్యార్థినిలకు ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న నేరాలపై పూర్తి అవగాహన కల్పించారు, అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా మహిళలకు వేధింపులు, మహిళలు మోసపోతున్న తీరులను వివరిస్తూ చైతన్య పరచడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా షీ టీం బృందా సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది, పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ పాల్గొన్నారు.



అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ఉప్పునుంతల :అమృత్ తెలంగాణ: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) పిలుపునిచ్చింది. ఈ మేరకు ఉప్పునుంతల మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్నకు సమ్మె నోటీసు అందజేశారు. ఆశ వర్కర్లను రెగ్యులర్ ఉద్యోగులుగాగుర్తించి కనీస వేతనం రూ. 26,000, పెన్షన్ రూ. 10,000 ఇవ్వాలని, పనిగంటలు ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆశ వర్కర్స్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1992-93 లో చదివిన పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఆడెల్లి పోచమ్మ ఆలయం వద్ద జరుపుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకుని చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు.. పలకరింపులతో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ అపురుప క్షణాలను సెల్ఫోనలలో బంధించారు. అనంతరం స్వపంక్తిభోజనాలు చేసారు.

# దృష్టులను కాపాడితే అడ్రస్ గల్లంతే: మందకృష్ణ మాదిగ

తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: కర్ల రాజేష్ మృతికి కారణమైన దోషులను కాపాడితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల రెండు నియోజకవర్గాల అడ్రస్ గల్లంతు కాక తప్పదని యంఆర్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సభ అధ్యక్షులు చెడుపాక గంగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కర్ల రాజేష్ సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు అమాయకుడైన కర్ల రాజేష్ ఎలాంటి తప్పు చేయకుండా,అక్రమ నిర్బంధం చేసి కేసులు నమోదు చేసి పోలీసులు చిత్రహింసలకు గురి చేసి లాకప్ డెత్ కి కారణమైన ఎస్ఐ సురేష్ రెడ్డి ని కాపాడటం వెనుక ఉన్న వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉన్నదని చెప్పారు.



రాజేష్ చనిపోయి సుమారు మూడు నెలలు గడుస్తున్నప్పటికి,ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు.ఆధారాలు లేకుండా పిర్యాదు చేయకుండా అక్రమ నిర్బంధంతో రాజేష్ మృతికి పోలీసులు భాద్యత వహించాల్సి వస్తుందని చాల జగ్రత్తగా పోస్టు మార్టం రిపోర్ట్ను సైతం తమకు అనుకూలంగా మలుచుకునే విదంగా కేసును తప్పుదోవ పట్టించే విధంగా రాష్ట్ర మంత్రి కోదాడ ఎమ్మెల్యే సహకారంతో ఈతంతు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తప్పును ఒప్పుకొని రీ పోస్టుమార్టన్ చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతి ఏరాజకీయ పార్టీలకు పట్టడం లేదని కేవలం మాదిగల ఓట్లు మాత్రమే కావలి మాదిగలు జెండాలు పట్టాలి జై కొట్టాలా అని ఏద్దేవా చేశారు. జాతి కోసం ఎక్కడి దాకానైనా కొట్లడతాం, కానీ ఆత్మ గౌరవం తాకట్టు పెట్టేది లేదన్నారు. అంతకుముందు ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన మందకృష్ణ మాదిగ ద్వారానే సాధ్యమైందని, కులం పేరు చెప్పుకోవడానికి ఇబ్బంది పడ్డ మాదిగలు నేడు ప్రతి పేరు చివరన మాదిగ పెట్టుకోవడానికి కారణం కృష్ణన్నని అన్నారు.

దళిత జాతిని ఏకం చేసి, చెప్పులు కుట్టిన చేతులతోనే మరోచరిత్ర సృష్టించాడని అన్నారు. దళితులంతా బలిచ్చే మేకలలాగా కాకుండా, గర్జించే సింహం లాగా ఉండాలని అన్నారు. ఆస్తిపాస్తులు లేకున్నా ఆత్మగౌరంతో బతికేవారు మాదిగల అని అన్నారు. పార్టీలకు అతీతంగా సబ్బండ జాతులను కాపాడేది మందకృష్ణ అన్న అని అన్నారు. తన ఆటపాటలతో మాదిగ జాతి ఐక్యం కోసం అనేక సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటికొండ సీతయ్య, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం కాశీశీ,స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్,తడకమల్ల రవికుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు కొండగడుపుల శ్రీను,మండల ప్రజలు పాల్గొన్నారు.

# గుట్టలో కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం



ఆలేరు : అమృత్ తెలంగాణ:యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ మధ్యన పోటీ రసవత్తరంగా మారింది. మంగళవారం విత్ డ్రా చేసుకునే చివరి తేదీ బి ఆర్ ఎస్ పార్టీకి ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య షాక్ ఇచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ పదో వార్డులో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ పై టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆవుల సాయి మమత తన నామినేషన్ ఉపసమరించుకొని బీఆర్ఎస్ ను కోలుకొని విధంగా చేశారు. మంగళవారం సాయంత్రం రెండున్నర గంటలకు. మమత సాయి వచ్చి తమ నామినేషన్ ఉపసంహరించుకొని వెళ్లిపోయారు.

ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది.గోవాకు వెళ్లినట్లు సన్నిహితుల ద్వారా తెలిసింది.ఈ సంఘటన వెనుక ఐలయ్య చక్రం తిప్పినట్లు తెలుస్తోంది.ఇదే వార్డులో మరొక ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా విత్ డ్రా చేసుకోవడంలో ఎమ్మెల్యే సోమవారం రాత్రి ఒంటిగంట వరకు పోటీ నుండి విరమించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినట్టు విశ్వసనీయ సమాచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి ఈ హఠాత్పరిణామం జీర్ణించుకోక సోషల్ మీడియా లో ఆవేదనతో మాట్లాడిన వీడియోలు చెక్కర్లు కొడుతున్నాయి. ఎన్నికలకు మరో తొమ్మిది రోజులు మిగిలి ఉండగానే ఇలాంటి పరిణామాలు చోటు చేసు కోవడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది.ఐలయ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు మాత్రం ఉత్సాహంతో ఉన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పన్నిన వ్యూహం తో చైర్మన్ అభ్యర్థి ఏకగ్రీవం విషయం తెలుసుకున్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్యను గుండ్లపల్లి వాణి భరత్లను సన్మానించారు. రాబోయే నాలుగైదు రోజుల్లో మరిన్ని ఆశ్చర్యకరమైన సంఘటనలు జరుగుతాయని తెలుస్తోంది.

# పట్టణాలాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం: ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: ప్రజల సంక్షేమం, పట్టణాలాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా యాదగిరిగుట్ట కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ దశలో ఎలా ఉత్సాహంగా బీ--ఫారమ్‌లు స్వీకరించారో, అదే ఉత్సాహంతో గెలుపొందిన అనంతరం గెలుపు ధ్రువీకరణ పత్రాలను కూడా స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు.యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట



పట్టణాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా మారుస్తామని తెలిపారు. అంతకు ముందు ఆయన నివాసంలో కాంగ్రెస్ అభ్యర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బరిగే రమ్య రామచంద్రర్, బూడిద మధు, గౌలికర్ అరుణ, గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, శ్రీధర్, బబ్బూరి శ్రీధర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు మాట్లాడనివ్వదా.?

ఆలేరు :అమృత్ తెలంగాణ: ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్లో లేవనెత్తుతుంటే స్పీకర్ పక్షపాత ధోరణితో బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ మైక్ కట్ చేశారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో మంగళవారం పాల్గొని సస్పెండ్ గురైన ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ మైక్ ఎందుకు కట్ చేశారని వెల్లోకి వెళ్లి ప్రశ్నించగా తనతో పాటు మరో ఎనిమిది మంది ఎంపీలను కూడా సస్పెండ్ చేసినట్టు చెప్పారు.



బిజెపి ప్రభుత్వ వైఫల్యాలు దేశవ్యాప్తంగా ప్రజలకు తెలుస్తాయని భయంతో సస్పెండ్ చేశారని కాంగ్రెస్ వల్లనే సభ వాయిదా పడుతుందని బిజెపి తప్పుడు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. సభ నడిస్తే అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు భయపడి ప్రధాని మోడీ సాగిల పడుతున్న విషయాలు బయటపడతాయని భయంతో బిజెపి ఉందన్నారు. బుధవారం సస్పెండ్ గురైన ఎనిమిది మంది ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేయనున్నట్లు చెప్పారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది


గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్క్ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్క్ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com